


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
ఆదివారం 24 ఆగస్టు 2025 పేజీలు 10


## ఏడాదిలోపు ఇంటిగ్రేటెడ్ పాఠశాలను

# నిర్మాణం చేయాలి



**– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్/కొందుర్గు, మేజర్‌న్యూస్ (ఆగస్టు23): కొందుర్గు మండల కేంద్రం శివారులో నిర్మాణం చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏడాదిలోపు నిర్మాణం పూర్తి చేయాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటి చైర్మెన్ వీర్లపల్లి శంకర్ సూచించారు. మండల కేంద్రంలో శివారులో నిర్మాణం చేయనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా రాష్ట్రంలో మొట్ట మొదటగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గులో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత సంవత్సరం శంఖుస్థాపన చేశారని గుర్తు చేశారు. మొదటి విడితగా రాష్ట్ర వ్యాప్తంగా 19 ఇంటిగ్రెటెడ్ పాఠశాలల నిర్మాణాలను ప్రారంభించడం జరిగిందని, రెండో విడితలో భాగంగా మరో 26 ఇంటిగ్రెటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొందుర్గు మండల కేంద్రంలో 200 కొట్ల రూపాయలతో మిగతా 2లో



## మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ చైతన్యం

**విద్యార్థులను అభినందించిన కలెక్టర్ మను చౌదరి**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శనివారం కూకట్పల్లి జూనియర్ మరియు డిగ్రీ కాలేజీని పరిశీలించి, విద్యార్థులు మట్టితో వినాయక విగ్రహాలను తయారుచేసి పర్యావరణాన్ని కాపాడుతున్నందుకు అభినందించారు. మిగతా 3లో

## బీజేపి నయా ఎమర్జెన్సీని విదిస్తుంది

- చాయ్ అమ్మిన వారే దేశాన్ని అమ్మజూపుతున్నారు
- అమిత్‌షా జైలు జీవితం గడిపిన వాడే
- కాంగ్రెస్ ఆదివాసి గిరిజన రాష్ట్ర నాయకుడు రఘు

2 లో



## మహిళలు స్వయం ఉపాధితో

# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-ప్రభుత్వ పథకాలను వెనుకబడిన వారు సద్వినియోగం చేసుకున్నప్పుడే జీవన విధానానికి సార్థకత -వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23): మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని చెంచులు, వెనకబడిన తరగతుల ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్న కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకున్నప్పుడే వారి జీవన విధానానికి సార్థకత అవుతుందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు. మిగతా 3లో

## జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై ఫోకస్ పెట్టాలి...

- గ్యాంగ్ నేరాలపై దృష్టి సారించాలి
- జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి
- జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణపై ఫోకస్ పెట్టాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మిగతా 3లో

# పానకాల లక్ష్మి నరసింహుడి దయవల్ల అంతా సుభిక్షం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): పానకాల లక్ష్మి నరసింహ స్వామి దయవల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లుతారని, స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశాబావం వ్యక్తం చేశారు. శనివారం కేశంపేట మండలంలోని సంతాపూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీలక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో నిర్వహిస్తున్న ఉత్సవాల సందర్బంగా ఆలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్బంగా ఉత్పవ, ఆలయ ప్రాముఖ్యతను తెలుసుకుని భక్తులతో మమేకమయ్యారు. ఆలయ పూజారులు ఆలయ పరిసరాల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేను కోరగా త్వరలోనే ఆలయంలో విద్యుత్ కాంతులు విరజిల్లేలా చర్యలు తీసుకుంటామమని హామీ ఇచ్చారు. భక్తులు ఎంతో శ్రద్ధ భక్తితో అడవి ప్రాంతంలో ఉన్న ఈ ఆలయాన్ని సందర్శించి మెక్కులు తీర్చుకుంటున్నారన్నారు. ఉత్పవాల సందర్భంగా తినుబండారాలు అమ్ముకునే వ్యాపారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. వ్యాపారం ఎలా సాగుతుందని వాకబు చేసి స్వయంగా తన డబ్బుతో తిను బండారాలు కొని స్థానికులకు, నాయకులకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, మాజీ జెట్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్‌రెడ్డి, నాయకులు జగదీశ్వర్‌అప్ప, సురేశ్‌రెడ్డి, పల్లె ఆనంద్, అంజయ్య, రాములు, గిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నయా ఎమర్జెన్సీని విదిస్తుంది

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23):

బీజేపి పార్టీ దేశంలోని ప్రజలను మబ్యపెట్టి నియంత పాలన కొనసాగించడానికి చేసే ప్రయత్నాలు చూస్తుంటే నయా ఎమర్జెన్సీని విదిస్తున్నట్లు కనిపిస్తుందని కాంగ్రెస్ ఆదివాసి గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ విమర్శించారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై మండి పడ్డారు. ప్రతిపక్షాల ఓట్లను తొలగించి తమకు అనుకూలంగా వాటిని మలుచుకునేందుకు బీజేపి చేసిన కుట్రలను రాహుల్‌గాంధీ బయటపెట్టారని, ఎన్నికల కమీషన్‌పై ప్రజల్లో ఉన్న విశ్వాసం రోజురోజుకు సన్నగిల్లుతుందన్నారు. చీఫ్ ఎలక్షన్ కమీషనర్‌గా వ్యవహరిస్తున్న జ్ఞానేశ్వర్ 2018 నుండి 2024 వరకు అమిత్ షా బాధ్యతలు తీసుకున్న మంత్రిత్వ శాఖకు కార్యదర్శిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఓటరు జాబితాలో ఉన్న అవకతవకలు చూస్తుంటే విస్మయం కలుగుతుందన్నారు. 52 సంవత్సరాల వయస్సు గల తండ్రికి 72 సంవత్సరాల కొడుకు ఉన్నట్లు అదేవిదంగా ఎక్కడో వారణాసిలో ఉన్న బ్రహ్మచారికి 43 మంది సంతానం ఉన్నట్లు చూపుతున్న ఓటరు జాబితాను పరిశీలిస్తే నవ్వొస్తుందన్నారు. ఇలాంటివి ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టువంటివని మండి పడ్డారు. ఇప్పటికే ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు సంస్థల చేతుల్లో పెట్టిన చాయ్‌వాలా ప్రస్తుతం దేశాన్ని అమ్మజూపే పనిలో ఉన్నాడని ఘాటు వ్యాఖ్యలు చేశారు. 30 రోజులు జైలులో ఉంటే పదవిగండం ఉంటుందని బీజేపి తెస్తున్న కొత్త చట్టం ప్రతిపక్ష పార్టీల గొంతునొక్కి రాజ్యాదికారాన్ని తన ఆదీనంలో పెట్టుకునే కుట్రగానే భావిస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి అమిత్‌షా 2004లో గుజరాత్ జప్రాత్ జిహాన్ ఎన్‌కౌంటర్ కేసు, 2005లో సప్రుద్దీన్ ,2006లో తులసి ఎన్‌కౌటర్ కేసులలో నిందితుడిగా 90 రోజులు జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. అదేవిదంగా అమిత్‌షాను గుజరాత్ రాష్ట్రం నుండి రెండేళ్ల పాటు భహిష్కరించాలని సుప్రింకోర్టు గతంలో తీర్పు ఇచ్చిందని ఇలాంటి వారు పార్లమెంటులో ఇలాంటి బిల్లులు పెట్టడం వ్యంగ్యంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మత విద్వేశాలు రెచ్చగోడతారనే బావనలో అతనికి కొన్ని దేశాలు వీసా రద్దు చేశాయన్నారు. కేంద్రంలో బీజేపి అధికారంలోనికి వచ్చిన తరువాత 140 లక్షల కోట్లు అప్పు చేసిందని, ఇందులో 1846 కోట్ల రూపాయలు ఖర్చు చేసి మన ప్రధాని 144 దేశాలను తిరిగి వచ్చాడన్నారు. దేశంలో ఆర్ఎస్ఎస్, బీజేపి కలసి ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్, భార్గవ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# నిర్మాణం చేయాలి



**మొదటిపేజీ తరువాయి...** ఇంటిగ్రెటెడ్ పాఠశాలను నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. గత పాలకులు కొందుర్గు ఉమ్మడి మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, తాను మాత్రం కొందుర్గు ఉమ్మడి మండల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ద పెట్టడం జరిగిందని, అన్ని రంగాల్లో ఉమ్మడి మండలాన్ని అభివృద్ధి చేస్తానని, ఇంటిగ్రెటెడ్ పాఠశాలతో పాటు కొందుర్గు మండల కేంద్రంలో అత్యాధునిక స్టేడియం కూడా త్వరలోనే నిర్మాణం చేయడం జరుగుతుందని, నాలుగు లైన్ల రహదారిని ఉమ్మడి మండలం నుంచి షాద్‌నగర్ వరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంఖుస్థాపన చేయించడం జరుగుతుందని వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎల్లమ్మ కాలనీ వద్ద నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యుత్ సమస్యలుఉండకూడదనే ఉద్ధేశ్యంతో పూర్తి సామాగ్రిని అందుబాటులో ఉంచుతున్నామని, ఇందులో భాగంగా కొందుర్గు మండల కేంద్రంలోని సబ్ స్టేషన్‌లో గోడౌన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు అవసరమైన విద్యుత్ సామాగ్రితో పాటు రైతులకు అవసరమయ్యే ట్రాన్స్‌ఫార్మర్లను అందుబాటులో ఉంచడం జరిగిందని వివరించారు. అయా కార్యకమాల్లో విద్యుత్ శాఖ డిఈ శ్యాంసుందర్‌రెడ్డి, ఎడి సత్యనారాయణ, తహాశీల్దార్ రమేష్ కుమార్, ఎంపిడివో అనురాధ, ఎంఈవో గాయత్రిదేవి, విద్యుత్ ఏఈ రవికుమార్, విద్యుత్ కాంట్రాక్టర్ సంగెం మధుసూదన్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ సి దామెదర్‌రెడ్డి, నాలుగు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎ కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చలివేంద్రపల్లి రాజు, గూడ వీరేశం, నాయకులు కాశీనాథ్‌రెడ్డి, అగ్గనూరు విశ్వం, కె రాములు గౌడ్, మంగులాల్ నాయక్, బి నరేందర్, బి రవి, సయ్యద్ సాధిక్, అశోక్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి,కెకె కృష్ణ, చేవెళ్ల కృష్ణయ్య, బి మాణయ్య, బి మల్లేష్ గౌడ్, ఎండి ఫయిమోద్దిన్, బాల్‌రాజ్ గౌడ్, అంజిరెడ్డి, జిబి కృష్ణ, జగదీశ్వరప్ప, శ్రీనివాస్ రెడ్డి, మహామ్మద్ ఇబ్రాహీం, జమృత్‌ఖాన్, భార్గవ్‌కుమార్‌రెడ్డి, ఖదీర్, పి శ్రీనివాస్, బి నరేష్, టి గోపాల్, నరేందర్ గౌడ్, సుదర్శన్ గౌడ్, ప్రవీణ్, రామకృష్ణారెడ్డి, జంగయ్య, సత్యానారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): రక్తదానం చేయటం అనేది ఇతరులకు ప్రాణదానం చేసిన దానితో సమానమని, రక్తదానం కంటే గోప్ప దానం మరొకటి లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి అన్నారు. శనివారం విశ్వ బందుత్వ దినోత్సవం సందర్బంగా పట్టణంలోని విజయ్‌నగర్ కాలనీలో బ్రహ్మకుమారీస్ సేవా విబాగం ఆద్వర్యంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌రెడ్డి సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అవలంబించుకోవాలన్నారు. రక్తదానం చేసి సమాజానికి సేవ చేయాలనే ఆలోచన బ్రహ్మకుమారీస్ సేవా విభాగం వారికి రావడం ఎంతో గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరు సమాజం మనకు ఏమిస్తుంది అనే ఆలోచన కాకుండా సమాజానికి మనం ఏం చేస్తున్నామనే దృక్పదంతో ముందుకు పోవాలన్నారు. రక్తదానాల ద్వారా ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్న వారిని ఆదుకుని ప్రాణం పోసే అదృష్టం మనకు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సేవా విభాగం శోభ, లక్ష్మి, నాయకులు బెజుగం రమేశ్, నందకిశోర్, నందీశ్వర్, యారం శేఖర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, నర్సింహ్మారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మురళి, మంచిరేవుల అశోక్, రమేశ్ అగర్వాల్, మాచన్న చంద్రుడు, రాంచందర్, చారి, శ్రీపాల్‌రెడ్డి, సంతోష యాదవ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్ల సమస్యలు పరిష్కరిస్తా

## –నూతన అధ్యక్షులుగా కిషన్ కోలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23) : ఫోటో, వీడియో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆ సంఘం నూతన అధ్యక్షులు కిషన్ కోలి అన్నారు. శనివారం చేవెళ్ల మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కిషన్ కోలి, ఉపాధ్యక్షులుగా వై.శ్రీనివాస్, కార్యదర్శిగా బి.మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్, కోశాధికారిగా జనార్దన్, సలహాదారులుగా సునీల్, ఆశోక్‌ను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.... ఫోటో, వీడియో గ్రాఫర్లు ఐక్యమత్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటో, వీడియో గ్రాఫర్లు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.నాపై నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న తోటివారికి రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఫోటో, వీడియో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షులుగా ఎన్నికైన కిషన్‌ను చేవెళ్ల పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివశంకర్, కుర్వ మల్లేష్, దశరథ్, చోటు, మంగలి వెంకటేష్, మహేష్, మల్లేష్ ,సీనియర్ ఫోటోగ్రాపర్లు పాండు, నసిరోద్దిన్ తదితరులు ఉన్నారు.

# మర్రిపల్లిలో సిసి కెమెరాల ఏర్పాటుకు రూ. 10వేల విరాళం

## విరాళదాతను సత్కరించి అభినంధించిన శంశాబాద్ డిసిపి రాజేష్, కడ్తాల్ సి.ఐ గంగాధర్‌లు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): కడ్తాల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ప్రజాప్రయోజనాన్ని కాంక్షించి సిసి కెమెరాల ఏర్పాటుకు గ్రామానికి చెందిన బాలమోని నారాయణగౌడ్ 10వేల రూపాయల విరాళం అందజేసినట్లు శంషాబాద్ డిసిపి రాజేష్, కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్‌లు తెలిపారు. నేరాల అధుపు, దొంగతనాల నివారణకు సిసి కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని, ప్రజలకు శాంతియుత జీవనం అందించడంలో పోలీసులు చేస్తున్న కృషికి ప్రజలంతా సహకరించాలని వారు కోరారు. ఈ మేరకు మర్రిపల్లిలో సిసి కెమెరాల ఏర్పాటుకు సొంతనిధులు 10వేల రూపాయల విరాళం అందజేసిన బాలమోని నారాయణగౌడ్‌ను శుక్రవారం సి.ఐ గంగాధర్, ఎస్.ఐ వరప్రసాద్‌తో కలిసి డిసిపి రాజేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నారాయణగౌడ్‌ను స్పూర్తిగా తీసుకొని ప్రజారక్షణలో భాగస్థులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

## –టిపియూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు సురధీర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23) : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునఃరుద్దరించాలని టిపియూఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఘనపురం సురధీర్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చేవెళ్ల మండలంలోని కమ్మెట జిల్లా పరిషత్ పాఠశాలలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలని నిరసన కార్యక్రమం చేపట్టి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మోర లక్ష్మణ్, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, రమణారెడ్డి, మోహన్, దయాకర్‌రెడ్డి, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణపై ఫోకస్ పెట్టాలి...

మొదటిపేజీ తరువాయి...

పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో నేరాల నియంత్రణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...., ప్రజలలో ఆత్మహత్యలు, రోడ్డు ప్రమా దాలు, పోక్సో, మరియు రేప్ కేసుల పట్ల అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా, పాఠశాలలకు వెళ్లి బాలికలకు 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్' గురించి వివరించాలని సూచిం చారు. ఇది పిల్లలను లైంగిక నేరాల నుంచి రక్షించ డానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపా రు. అధికారులు తమ సిబ్బందితో నిరంతరం సమావేశాలు నిర్వహించుకొని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పరిష్కరించాలని సూచిం చారు. కేసుల ఇన్వెస్టిగేషన్ నాణ్యతను పెంచి, నిందితులకు త్వరగా శిక్ష పడేలా 'కన్విక్షన్ రేట్' (నేరస్తులకు శిక్ష పడే శాతం) పెంచాలని కోరారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు పట్ల ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని, ప్రతి ఫిర్యాదుదారునికి న్యాయం అందేలా చూడాలని స్పష్టం చేశారు. ఏహెచ్‌టియు (AHTU), షీ టీమ్స్, మరియు భరోసా సెంటర్ల సిబ్బంది ప్రజలు, పాఠశాలల విద్యార్థులలో అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. బాల్య వివాహాలు మరియు పోక్సో కేసుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని చెప్పారు. డీఎస్పీ స్థాయి అధికారులు తమ పరిధిలో ప్రతి నెల 'కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్' నిర్వహించి, ప్రజలకు మరింత దగ్గర కావాలని సూచించారు. జిల్లాలో గ్యాంగ్ నేరాల పైన దృష్టి పెంచాలని అన్నారు. జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడానికి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అక్రమంగా మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, నంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేసి, వాటిని స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుతంగా జరిగేలా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఉత్సవ మండపాలు, నిమజ్జన ఊరేగింపు మార్గాల్లో అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచాల ని కోరారు. ఉత్సవ కమిటీలతో సమావేశాలు నిర్వహించి, నిబంధనలను పాటించాలని సూచించారు. ఉత్సవాల్లో డీజేలను నిషేధించామని స్పష్టం చేశారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, శ్రీనివాస్, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులు సీఐలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళలు స్వయం ఉపాధితో
# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



మొదటిపేజీ తరువాయి... శనివారం కుల్కచర్ల మండలంలో పర్యటించిన ఆయన మండల పరిధిలోని సాల్వీడు గ్రామంలో చెంచు కాలనీలో విస్తరాకుల తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. సయోధ్య హెూం ఫర్ ఉమెన్ సౌజన్యంతో గ్రామంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామంలో ఉన్న చెంచు సహాయక సంఘం స్వయం ఉపాధుల ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు బొలుసాని భీమ్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ఎమ్మార్వో మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, డిటిడబ్ల్యు కరుణాకర్,సయోధ్య ఇన్చార్జి మృదుల, మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి...

## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 23): ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం సేకరణకు వరి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం సేకరణ నిమిత్తం ఏర్పాట్లపై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... ఖరీఫ్ సీజన్ లో సన్న రకం వరి ధాన్యం సేకరణ ఉండనున్నట్లు దానికి అనుగుణంగా అదనంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలన్నారు. జిల్లాలో లక్షా 5వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం లక్ష్యం కాగా దొడ్డు రకం 31200 మెట్రిక్ టన్నులు, సన్న రకం 73800 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరణకు అంచనాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు అనుగుణంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తూనిక, తేమ, తూర్పారబెట్టే యంత్రాల ఏర్పాటుతో పాటు సంచులను అందుబాటులో ఉంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, డిసిఎస్ఓ సుదర్శన్, డిఎంసిఎస్ మోహన్ కృష్ణ, మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిసిఓ నాగార్జున, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మట్టి వినాయక విగ్రహాలతో
# పర్యావరణ చైతన్యం



మొదటిపేజీ తరువాయి... కలెక్టర్ పర్యటనలో కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి నుండి ఇంటర్‌లో 1,200, డిగ్రీలో 1,800 మంది విద్యార్థులు ఉన్నారని సమాచారం తీసుకున్నారు. కాలేజీ బ్లాకులు, వాటి నీటి వసతులు, పాత బ్లాక్‌లు శిథిలావస్థలో ఉన్నందున కొత్త భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ సూచించారు. పక్కన నిర్మాణంలో ఉన్న కొత్త భవనాన్ని పరిశీలిస్తూ, తరగతి గదులు, ల్యాబ్‌లు సరిపోతున్నాయా అని ఆరా తీశారు. అలాగే, కొన్ని బ్లాక్లలో విద్యుత్ సమస్యలు ఉన్నాయని ప్రిన్సిపల్ వివరించగా, కలెక్టర్ వాటిని విద్యుత్ శాఖ తక్షణమే పరిష్కరించాలన్నారు. పర్యటన ముగిసిన తర్వాత కలెక్టర్ కాలేజీ ఆవరణలో మొక్కను నాటారు. విద్యార్థుల పర్యావరణ పరిరక్షణ అభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి తాసిల్దార్ స్వామి, కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతి, విద్యార్థులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గణపతి భక్తి చాటీతే... వృక్షం సమాజానికి నిడనిస్తుంది..

- విత్తన గణపతినీ పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడుదాం..
- బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్
- వికారాబాద్ లో విత్తన గణపతి విగ్రహాల పంపిణీ



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23):** గణపతి భక్తి చాటీతే...వృక్షం సమాజానికి నిడనిస్తూ నడిపిస్తుందనిబీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ అన్నారు. వికారాబాద్ పట్టణంలో నిఎన్.ఎస్.పి కార్యాలయంలో విత్తన గణపతి విగ్రహాలను మాజీ జడ్పీ వైస్ చైర్ పర్సన్ విజయ్ కుమార్ మరియు విడి డి ఫ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ మాజీ సభ్యులు నూలి శుభ ప్రద్ పటేల్ మాట్లాడుతూ.... గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన వ్యవస్థాపకులు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కోసం విత్తన గణపతి పంపిణి చేయడం జరిగిందన్నారు. విత్తన గణపతినీ పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి వినాయకుని ప్రతిష్టాపించి పూజించాలన్నారు. నీటి కాలుష్యం కలగకుండా విత్తన గణపతిని ప్రతిష్టాపించి నిమజ్జనం రోజు వినాయకుని ఇంటి దగ్గరే నిమజ్జనం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ కిరణ్ పటేల్, సురేష్ గౌడ్, నాయకులు దత్తు,సురేష్, లెక్చరర్స్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, అడ్వొకేట్ జగన్, చైతన్య నాయకులు మారుతీ, సుజీత్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

- టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్...



శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 23) ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మూడు చింతలపల్లి పురపాలక సంఘం పొన్నాల్ గ్రామానికి చెందిన బత్తిని వరమ్మ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ.60 వేల చెక్కును శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ........ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా కిందిస్థాయి నాయకులు కార్యకర్తలు కృషిచేసి నిరుపేదలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నాలు మాజీ ఉపసర్పంచ్ గడ్డం రమేష్, బత్తిని నరసింగరావు గౌడ్, గడ్డం శ్రీనివాస్, బత్తిని పాండు, మాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పోరాటానికి బీజేపీ సిద్ధం

## బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు యాధిష్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అగస్టు 23): ప్రజా సమస్యల పై బీజేపీ పార్టీ పోరాడుతుందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు టి యాధిష్ అన్నారు. శనివారం మండల కేంద్రం బీజేపీ పార్టీ కార్యాలయంలో స్థానిక సమస్యలపై సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా యాధిష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న గ్రామాలు అభివృద్ధి చెందాకుండా నిర్వర్యమైనవని అన్నారు. గ్రామంలో రోడ్లు అస్తవ్యస్తగా డ్రైనేజీలు రోడ్లుపై, విధిలైట్ల వ్యవస్థ అధ్వానంగా తయారైనదని తెలిపారు. వృద్దులకు ,వితంతువులకు ఫించన్లు పెంచుతామని ఒట్లు వేయుంచుకొని మోండి చేయి చూపిస్తు కాలం గడుపుతున్నారని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అబద్దపు హామీలతో ఆరు గ్యారంటిలు,420 హామిలు ఇచ్చి ఎ పథకాం పూర్తిగా అమలు కాలేదన్నారు. చాల మంది రైతులకు రెండు లక్షల రుణామాఫీకాలేదని, నిరుధ్యోగ భృతి అందలేదని, రైతు భరోసా కింద 115 వేల రూపాయాలు అమలు కాలేదని,మహాలక్ష్మీ పథకంలో మహిళాలకు 2500 రూపాయాలు, కళ్యాణ లక్ష్మీ కింత తులం బంగారం ఎక్కడని ప్రశ్నించారు. సమస్యలపై సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో చెపట్టాద్ధామని అన్నారు. ఈ కార్యక్రమాని విజయవంతం చేయాల ని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బస్వ పాపయ్యగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్యగౌడ్, చెవేళ్ల పార్లమెంట్ బీజేవైఎం కన్వీనర్ కుండె కెంకటేష్,శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు శ్రావణ్ ,బీజేవైఎం నాయకులు దేవేందర్ నాయక్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్



జల్‌పల్లి, మేజర్‌న్యూస్( ఆగస్టు 23): జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నారాయణ పాఠశాలలో శనివారం క్రీడా ప్రారభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పాఠశాల జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం రవీందర్ బాబు పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈసందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ...చదువుతో పాటు,క్రీడలకు ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. క్రీడలతో విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆనందం కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు చిన్నప్పటి నుండి క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కిడ్స్ కోఆర్డినేటర్ ప్రియాంక, పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్, డీన్,ఏవో, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజల వద్దకు సంక్షేమ పథకాలు

▶▶ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి

▶▶ 77 మంది లబ్దిదారులకు నూతన రేషన్‌కార్డులు అందజేత





కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజల వద్దకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కెవిఎల్ఆర్ పిలుపు మేరకు శనివారం కందుకూరు మండలం నేదునూరులో నూతన రేషన్ కార్డులను 77 మంది లబ్దిదారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలను నెరవేరుస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 5 వందలకే వంట గ్యాస్, రైతు ఋణమాఫీ, రైతు భరోసా, ఉచిత బస్సు, సన్నబియ్యం వంటి పథకాలను అద్భుతంగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహాకారంతో నేదునూరు గ్రామాభివృద్ధికి 30 కోట్ల రూపాయల అభివృద్ధి, సంక్షేమ పథకాలు వచ్చాయని వివరించారు. త్వరలో గ్రామ పంచాయతీ భవనం, అండర్ డ్రైనేజీలు చేపట్టం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజల తరపున కెవిఎల్ఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మండల కోఆర్డినేటర్ ఎండి అఫ్జల్‌బేగ్, ఇందిరమ్మ కమిటీ గ్రామ అధ్యక్షులు ఏ.బాలయ్య, ఎన్.నాగరాజు, డైరెక్టర్ పుష్పదర్శన్, సింగిల్ విండో డైరెక్టర్ పాండురంగారెడ్డి, గ్రామ అధ్యక్షులు సురేష్, నాయకులు ఎస్.మాధవరెడ్డి, గడిగె రాములుగౌడ్,ఇంద్రకంటి రాకేష్ గౌడ్, మర్ల రాములు, కె.మహేష్, ఎం.మహేందర్,డి.రాములు,శివశంకర్, ప్రవీణ్‌రెడ్డి, భి.భాస్కర్, ఎ.పాండు, ఎన్.శ్రీరాములు, ఎండి సలీం, ఎండి.సల్మాన్, ఎండి సర్దార్, రేషన్ కార్డుల లబ్దిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీపీఎస్‌ను రద్దు చేయాలి

## తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 23) : సీపీఎస్ విధానం రద్దు చేసి పాత ఫెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేష్ అన్నారు. తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటి ఎండీ హర్షద్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీపీఎస్ విధానం రద్దు చేసే అవకాశం వచ్చిన అప్పటి ప్రభుత్వం 2014 ఆగస్టు 23న జీవో నెంబర్ 28 ద్వారా సీపీఎస్ విధానంలో కొనసాగుతామని చెప్పడం బాధాకరమన్నారు. ఆగస్టు 23 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు రావుల శివకుమార్, నాయకులు వెంకటేష్, దత్తాత్రేయ, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## – ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): రైతుల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులతో శనివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడిఏ శోభారాణి, ఏవోలు శ్రీనివాస్‌గౌడ్, అరుణకుమారి, రేణుక, చక్రవర్తిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకుల పరిధిలోని తలకొండపల్లి, ఆమనగల్లు, కడ్తాల, మాడుగుల మండలాల సన్న చిన్నకారు రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించడం జరుగుతుందని ఆమనగల్లు వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి ఎమ్మెల్యేకు వివరించారు. ఆమనగల్ డివిజన్‌కు మొక్క జొన్న సెల్లర్స్ , వరి స్ట్రా బెల్లర్స్ , బ్యాటరీ ఆపరేటర్ స్ప్రేయర్స్ , పవర్ స్ప్రేయర్స్ , పవర్, బ్రెష్ కట్టర్స్, రోటోవేటర్స్ , ట్రాక్టర్ డ్రాన్ ఇంప్లిమెంట్స్ మొదలగు పరికరాలు 40 నుంచి 50 శాతం సబ్సిడీపై ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఆమనగల్లు వ్యవసాయ సబ్‌డివిజన్ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని కోరారు. వానకాలం పంటల సాగుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా కొరత లేదని రైతులెవరు ఆందోళన చెందవద్దన్నారు, ఎవరైనా యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలి

## –వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి






చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23) ః విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతులుగా ఎదగాలని వివేకానంద డిగ్రీ కళాశాల చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం కేజీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు శ్రద్ధగా అంకితభావంతో చదువుకుంటే భవిష్యత్‌లో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చాన్నారు. విద్యార్థి దశ ఎంతో కీలకమని, పోటీ ప్రపంచంలో విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు చెందుతన్నప్పటికి భవిష్యత్ ప్రణాళికలను సిద్ధం చేసుకొని కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. అనంతరం ఎస్ఐలు బి. శిరీష, వి. శిరీష మాట్లాడుతూ..మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. నేటి సమాజంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌కు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దన్నారు. చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని, వాటి దుష్పలితాలు జీవితంపై ప్రభావం చూపిస్తాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశతో పెంచి పెద్ద చేశారని, విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్య కార్యక్రమాలు అలరించాయి. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, డైరెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం చాలా అవసరం...

● వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రజల సహకారం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు వికారాబాద్ పట్టణంలోని గౌలికర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వివిధ మతాల ప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వాహకులు, శాంతి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., "సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడానికి పోలీసులతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరం అన్నారు. పండుగల సమయంలో అన్ని వర్గాల ప్రజలు పరస్పరం గౌరవించుకుంటూ, శాంతి పరిరక్షణలో భాగస్వాములు కావాలి అని తెలిపారు. శాంతియుత వాతావరణం, సురక్షితమైన సమాజం మనందరి సామూహిక బాధ్యత" అని తెలిపారు. శాంతి కమిటీ సభ్యులు సమాజంలో శాంతిని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తారని, ఈ సమావేశాలు మతాల మధ్య పరస్పర విశ్వాసాన్ని పెంచుతాయని ఆయన అన్నారు.

**భద్రతా చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

గణేష్ ఉత్సవాల సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు:

– మండపాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం నిఘా ఉంచాలి.

– ఎలక్ట్రికల్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలి.

– అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలి.

– పౌరుల భద్రత కోసం మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

– నిమజ్జనం సమయంలో రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి తొక్కిసలాటలు జరగకుండా వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలి.

వదంతులపై అప్రమత్తత

"సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న అవాస్తవ సమాచారం, వదంతులను ప్రజలు నమ్మవద్దు. అలాంటి సందేహాలు ఉంటే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం," అని ఆయన హెచ్చరించారు. అల్లర్లను రెచ్చగొట్టే సందేశాలు, పోస్టులు పెట్టేవారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఏ సమస్య ఎదురైనా పోలీసులు 24 గంటలూ అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. "మీ సమస్యలను ధైర్యంగా చెప్పండి, వాటి పరిష్కారానికి మా పూర్తి సహకారం అందిస్తాం. పండుగను జరుపుకునే టప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, సౌండ్ సిస్టమ్స్ విషయంలో కోర్టు ఆదేశాలను గౌరవించాలని" ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, ఎస్ఐలు, పీస్ కమిటీ సభ్యులు, వినాయక మండపాల నిర్వాహకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





# మీ సేవ సెంటర్ నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు...

● అధిక వసూలు చేస్తే మీ సేవ సెంటర్ గుర్తింపు రద్దు చేస్తాం

● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** మీసేవ కేంద్రాల నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మీసేవ కేంద్రాల నిర్వహణ, వివిధ సేవలకు నిర్ధారించిన రుసుము తదితర అంశాలపై మీసేవ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీసేవ కేంద్రాల్లో రసీదుపై చూపబడిన రుసుము కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లుప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయని, నిర్వాహకులు ఇలాంటి వాటికి పాల్పడితే మీసేవ కేంద్రం గుర్తింపును రద్దు చేయ డం జరుగుతుందన్నారు. మీసేవ కేంద్రాలు వ్యాపా రపరంగా కాకుండా సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన తెలిపారు. మీ సేవ కేంద్రాలను ప్రభుత్వ సెలవుల్లో కాకుండా పని దినాల్లో తప్పనిసరిగా సమయానుసారంగా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉండాలని మీసేవ నిర్వాహకులకు ఆయన సూచించారు. ప్రభుత్వం సూచించిన సేవలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. కులము, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డు, ఆన్లైన్ చెల్లింపులు తదితర అంశాలకు సంబంధించి ప్రభుత్వం సూచించిన రుసుమును మాత్రమే వసూలు చేయాలని ఆయన తెలిపారు. నిర్ధారించిన రుసుము కంటే అధిక రుసుము చెల్లించకూడదు అనే బోర్డులు కూడా ప్రదర్శించాలని ఆయన ఆదేశించారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజలతో తప్పుగా ప్రవర్తించకుండా మర్యాద పూర్వకంగా ఉంటూ వారికి సేవలు అందించాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాలు అనుమతి పొందిన ప్రాంతాల్లోనే నిర్వహించాలని, వేరే ప్రాంతానికి మార్చే క్రమంలో ముందుగానే జిల్లా యంత్రాంగం నుండి అనుమతి పొందాలని ఆయన సూచించారు. మీసేవ ఆపరేటర్ లాగిన్ ను అనుమతి పొందిన వ్యక్తి మాత్రమే బాధ్యులని, ఇట్టి విషయంలో ఏదేని లోపం జరిగితే అపరాధ రుసుముతో పాటు మీసేవ కేంద్రాన్ని నిలిపివేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీసేవ, ఆధార్ కేంద్రాల వద్ద ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా రుసుము పట్టికల ఫ్లెక్సీలను ప్రదర్శింపచేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ఆదేశించారు. ఆధార్ కార్డులో ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే ప్రజలకు అర్థమయ్యే విధంగా మార్పులు చేర్పులు చేసుకోవచ్చు అనే భరోసా కల్పించాలని ఆయన సూచించారు. అదేవిధంగా క్రింది స్థాయిలో మార్పులు చేర్పులకు సాధ్యం కాకుంటే ప్రధాన కార్యాలయం చిరునామా ను సూచించాలని ఆయన తెలిపారు. మీసేవ నిర్వాహకులు రసీదుపై చూపబడిన రుసుము కంటే అధికంగా రుసుము అడిగినట్లయితే ఏదేని పరిష్కా రం కోసం 1100 కాల్ సెంటర్ ను సంప్రదించాల్సిందిగా జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ మహమూద్ పాల్గొన్నారు.





## కాంగ్రెస్ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

● మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్



లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న గోపాల్ నాయక్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** కాంగ్రెస్ హయాంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం కుల్కచర్ల మండలం పరిధిలోని ఇప్పాయిపల్లిలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ... పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా ఒక్కొక్క హామీని నెరవేరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు వడ్డే వెంకటయ్య, రఘు, ఎర్ర వెంకటయ్య, అంజిలయ్య, మధు గౌడ్, మల్లయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత



తహసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దు చేసి వెంటనే ఓపీఎస్ విధానాన్ని అమలు పరచాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం, తపస్ నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం పాఠశాలలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపి, పాఠశాల ముగిసిన తర్వాత తహసిల్దార్ మనోహర్ చక్రవర్తికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, సిపిఎస్ ఉద్యోగులు రవీందర్, స్వప్న, అనిత, లక్ష్మయ్య, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిరుపేదలకు సేవ చేసే భాగ్యం దొరకడం ఎంతో సంతోషం

– కోటపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** నిరు పేదలకు సేవ చేసే భాగ్యం దొరకడం ఎంతో సంతోషంగా ఉందని కోటపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల మంబాపూర్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఇమామ్ కుటుంబాన్ని పరామర్శించి, ఆ కుటుంబ సభ్యులకు రూ.5000 వేల నగదును ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ పేద, నిరుపేద ప్రజలకు సేవలు చేయడానికి అవకాశం రావడం తన పెద్దలు, పూర్వీకులు చేసిన పుణ్యం అన్నారు. తనకు చేత అయినంత వరకు గ్రామ ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మైఫూస్, మత్స్యకార జిల్లా డైరెక్టర్ నర్సిములు, ముల్ల గౌస్ షేక్, మొజొద్దీన్, పల్లె నాగేందర్, ఫీటర్ యాదప్ప, ఎండీ తాజొద్దీన్, తాడి అంజిలప్ప, రాములు, ఎల్లప్ప, మమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంతవాతావరణంలో జరుపుకొని పోలీసులకు సహకరించాలి

**పీస్‌కమిటీ సమావేశంలో నందిగామ సి.ఐ ప్రసాద్**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): గణేష్ నవరాత్రోత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని నందిగామ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ కోరారు. ప్రశాంత వాతావరణలంలో పండుగలను జరుపుకొని పోలీసులకు సహకరిం చాలని ఆయన పేర్కొన్నారు. వినాయ కచవితి, మిలాద్ ఉన్ నబి పండుగల నేపధ్యంలో శనివారం సి.ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో పీస్ కమిటి సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి మండలంలోని అన్నిగ్రామాల గణేష్ ఉత్సవకమిటి సభ్యులు, పలువురు మత పెద్దలు హాజరయ్యారు. ఈసందర్భంగా వారిని ఉద్దేశించి సి.ఐ మాట్లాడుతూ గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా వినాయక మండపాలు ఏర్పాటుచేసేందుకు పోలీసుశాఖ అనుమతి తప్పనిసరి అన్నారు. మండపాల ఏర్పాటుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండ ఉత్సవకమిటిలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. మండపాల నిర్వాహకులు తాము ఏర్పాటుచేసే మండపాలను వేసే ముందు దాని ఎత్తు , పొడవు, వెడల్పుతో పాటు విగ్రహాల పూర్తి సైజ్ ముందుగానే పోలీస్ వారికి తప్పకుండా తెలియజేయాలన్నారు. మండపాల ఏర్పాటు గురించి ఏ రోజు ఎక్కడ నిమజ్జనం నిర్వహిస్తారో కూడ ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ట్రాఫిక్ అంతరాయం కలిగే ప్రాంతాల్లో మండపాలు వేయకూడదని సి.ఐ ప్రసాద్ పేర్కొన్నారు. హారతి, లైటింగ్ లాంప్స్,విద్యుత్ ఉపకరణాల కారణంగా అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా ఉత్సవకమిటిలన్ని జాగ్రత్తపడాలని, విద్యుత్ ట్రాంఫార్మర్ల వద్ద మండపాలు



ఏర్పాటుచేయడం ఏ మాత్రం శ్రేయస్కరం కాదని ఆయన సూచించారు. అదేవిధంగా మండపాల వద్ద డీజెలకు అనుమతి లేదని, మైకులు, స్పీకర్లు మాత్రమే పెట్టుకోవాలని, రాత్రివేళ 10 గంటలు దాటాక ఎలాంటి సౌండ్ పెట్టకూడదని ఉత్సవకమిటిలను కోరారు. అంతేగాకుండ స్కూల్, కాలేజీలు పని చేసే సమయంలో సౌండ్‌బాక్స్‌లు పెట్టకూడదని, మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చెలసుకోవాలని, కమిటీ సభ్యులు మండపాల వద్ద ప్రతిరోజు ఇద్దరైన అందుబాటులో ఉండాలని ఆయన పేర్కొన్నారు. మండపాలను ప్రతిరోజు ఉదయం, సాయంత్రం పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తారని , వారికి ఉత్సవకమిటిలు సహకరించాలని సి.ఐ ప్రసాద్ సూచించారు. నిమజ్జనంతో మద్యం సెవిందచకూడదని, డిజెలు పెట్టకూడదని ఆయన పేర్కొన్నారు. మండపాల వద్ద అగ్నిప్రమాదాల నివారణ కొరకు ఫైర్ సేఫ్టీలో భాగంగా ఇసుక బకెట్లు, డ్రమ్ముల్లో నీళ్లు అందుబాటులో ఉంచుకోవాలని, నిమర్జనం చేసేందుకు ఉపయోగించే వాహనాల పత్రాలు అన్ని సరిగ్గా ఉండేలా కమిటి సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనం నడిపే డ్రైవర్ మద్యం సేవించి ఉండకూడదని, శోభాయాత్ర మధ్యలో బ్రీత్ ఎనలైజర్‌తో పోలీసులు చెక్ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. గణేష్ నవరాత్రులతో పాటు మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలంతా కృషిచేసి పోలీసుశాఖకు సహకరించాలని సి.ఐ ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల గణేష్ ఉత్సవకమిటి సభ్యులు, పలువురు మతపెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా.. మృతుల కుటుంబాలకు రూ.10వేల ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): కడ్తాల్ మండలంలో ఇటీవల మృతిచెందిన ఇద్దరు మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ అధినేత, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మక్తమాధారం గ్రామంలో నీంగ్యారి రామయ్య గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో కలిసి రామయ్య మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామయ్య కుటుంబసభ్యులను ఓదార్చి తన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా ఈనెల 15న చల్లంపల్లి గ్రామ సమీపంలో రాత్రి పూట జరిగిన రోడ్డు ప్రమాదంలో మారమోని శివ తీవ్ర గాయాలకు గురై మృతి చెందారు. వారి కుటుంబాన్ని మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ శుక్రవారం ఓదార్చి తన ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ యాట నర్సింహ్మా, మాజీ ఉప సర్పంచ్ గణేష్, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ మక్తమాదారం గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నర్సింహ్మా, సత్యనారాయణ, అశోక్, మహేష్ , యాదయ్య, మహేష్, బొద్దు కృష్ణయ్య, జంగయ్య, బాలరాజ్, గోపాల్, చందు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీలన్నీ ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**★పీస్ కమిటీ సమావేశంలో శంషాబాద్ డిసిపి రాజేష్**



ఆమనగల్లు మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): గణేష్ ఉత్సవ కమిటీలన్నీ విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ చేపట్టే చర్యలకు ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని శ్రీ లక్ష్మి గార్డెన్లో శనివారం ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి శంషాబాద్ డిసిపి రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నరసింహ ముఖ్య అతిథి లుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగల నిర్వాహణ భక్తి భావాలు పెంపొందించేలా ఉండాలని, వినాయక మంట పాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు విధిగా ఆన్లైన్లో వివరాలు నమోదు చేసుకొని పోలీసుల అనుమతులు పొందాలని సూచించారు. నవరాత్రి ఉత్సవాలతో పాటు, నిమజ్జనం రోజున డిజె సౌండ్స్ సిస్టంకు అనుమతి లేదని డిసిపి వివరించారు. వర్షాలకు నిండిన చెరువులు కుంటల వద్ద నిమజ్జనం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మండప నిర్వాహకులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీస్ శాఖ తీసుకున్న నిర్ణయాలకు ఉత్సవ కమిటీ సహకరించి, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ఉత్సవ కమిటీలు నడుచుకోవాలని ,సోషల్ మీడియాలో వచ్చే ఉదంతాలను నమ్మవద్దని, గ్రామానికి ఒకటి సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. 11 రోజులు జరుపుకునే నవరాత్రి ఉత్సవాలలో ,భక్తి భావాలతో పాటు, ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన కోరారు. అన్ని సమస్యలకు ఒక్కటే మార్గం 100 డయల్ కు ఫోన్ చేసి పోలీస్ శాఖ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో కడ్తాల్ సీఐ గంగాధర్, ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు మంజులాదేవి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఆర్ అండ్ బి ఏ ఈ తిరుపతిరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీవో రెహమాన్, ఆర్ ఐ సంపత్, ఇరిగేషన్ ఏఈ తిరుపతయ్య, విద్యుత్ శాఖ ఏఈ శంకర్ నాయక్, ఎస్సై సీతారామరెడ్డి, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపిశెట్టి రాము, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలు, తండాల గణేష్ ఉత్సవ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకారులు ఐక్యతతో ఆర్థికంగా ఎదగాలి

**▶▶మండల నూతన కమిటీ ఎన్నిక ▶▶అధ్యక్షులుగా సిరిగిరి ముకుందం చారీ**



కందుకూరు, మేజర్‌న్యూస్( ఆగస్టు 23): స్వర్ణకారులు ఐక్యమత్యంతో ఉండి ఆర్థికంగా ఎదగాలని మండల సర్ణకారులు సంఘం పిలుపునిచ్చారు. శనివారం మండల స్వర్ణకారుల సమావేశంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ముకుంద చారీ, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి రమేష్ చారీ, ప్రధాన కార్య దర్శి కూరేళ్ల నర్సింహ చారీ, కోశాధికారి కాసోజు శివప్రసాద్ చారీలు ఎన్ను కున్నారు. కార్యక్రమంలో పాండురంగాచారీ, అజయ్ చారీ, శివకుమార్, సనత్ కుమార్,కె.రమేష్ చారీ, విఠల్ చారీ, శివ సుబ్రమణ్యం చారీ కిషోర్ చారీ పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఉచిత చేపపిల్లలను అందించాలి

**★మండల మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి ఉదయ్ ముదిరాజ్**



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): వర్షాలు కురిసి చెరువులు నిండిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఉచిత చేప పిల్లలను అందించలేదని, తక్షణమే చేప పిల్లలను అందించాలని మండల మత్స్య సహకార సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్ల ఉదయ్ ముదిరాజ్ కోరారు. శనివారం పత్రిక ప్రకటనలో తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరంలో అరకొర చేపపిల్లను అందించారని, ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు కురిసి చెరువులు,కుంటలు మత్తడి దుంకుతున్నా ప్రభుత్వంలో స్పందన లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత చేపపిల్లకోసం మత్స్యకారులు ఎదురుచూస్తున్నారని, తక్షణ చేప పిల్లల పంపిణీ చేపట్టాలని ఉదయ్ డిమాండ్ చేశారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ



కందుకూరు,మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): మండంలోని గూడూరు భవన నిర్మాణ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీహెచ్ నర్సింగ్,ఉపాధ్యక్షులు ఏ.భాస్కర్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీనివాస్, కోశాధికారి జె.కృష్ణ, సలాహదారులు సీహెచ్.జనార్ధన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హెరిటేజ్ డైరీ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

**▶▶ హెరిటేజ్ డైరీ డాక్టర్ ప్రభాకర్ ▶▶ పాలసేకరణ కేంద్రం నిర్వాహకులు బైకని మహేందర్ యాదవ్**



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 23) : మండలంలోని ఆరుట్ల గ్రామంలో శనివారం హెరిటేజ్ డైరీ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు సీజనల్ వ్యాధులు ప్రబల కుండా రైతులు వాటిపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రభాకర్ సూచించారు. పశువులకు నట్టల మాత్రలు, కాల్షియం, మినరల్ మిక్సర్, దాన వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. హెరిటేజ్ డైరీ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని పాలసేకరణ కేంద్రం నిర్వాహకులు బైకని మహేందర్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పుణ్యమూర్తి, అంజయ్య, రావుల బుచ్చయ్య, ఆర్ల వినయ్, మహేష్, రావుల మంగమ్మ, మహ్మద్ షాహిద్, రావుల పర్వతాలు, ముత్యాలు, చిందం సత్తయ్య, మార శ్రీశైలం, రావుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పాడైన రోడ్లను వెంటనే బాగు చేయాలి...

- అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- వికారాబాద్ జిల్లా బిజెపి మాజీ అధ్యక్షుడు టి.సదనానంద రెడ్డి
- బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** గ్రామాల్లో గుంతల మయమైన రోడ్లను వెంటనే బాగు చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు టి. సదానంద రెడ్డి కోరారు.అదే విధంగా అధిక వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం భారతీయ జనతా పార్టీ వికారాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో పాడైన రోడ్లను, వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వికారాబాద్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల ముందు నిరసన తెలిపి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు టీ.సదానంద రెడ్డి మాట్లాడుతూ... వికారాబాద్ మండల కేంద్రం నుండి గ్రామాలకు వెళ్లే రహదారులన్నీ ఉదాహరణకు కొత్తగాడి నుండి మైలర్ దేవారంపల్లి వరకు వికారాబాద్ నుండి సిద్దలూరు వికారాబాద్ నుండి ద్యాచారం వికారాబా ద్ నుండి గొట్టిముక్కుల పూలుమద్ది గ్రామం వరకు జై దు పల్లి రోడ్లన్నీ పూర్తిగా ధ్వంసం అయినాయి కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. గత వారం రోజుల నుండి పడుతున్న భారీ వర్షాల వలన అన్ని రకాల పంటలు దెబ్బతిని రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయి ఉన్నారని, వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకాన్ని వెంటనే తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.విపరీత కాల పరిస్థితుల్లో నష్టపోయిన రైతులకు పంటల బీమా ఒక వరం లాంటిదని ఆయన తెలిపారు.కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివరాజ్ గౌడ్ ,వికారాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ పెద్దింటి నవీన్ కుమార్, పార్లమెంట్ కో కన్వీనర్ అమరేందర్ రెడ్డి, సెన్సార్ బోర్డ్ నెంబర్ బసవలింగం, సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, స్థానిక మాజీ కౌన్సిలర్ శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు గడిగే శివరాజ్ ,సీనియర్ నాయకులు గొడుగు సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శులు గోపాల్ మరియు శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, నరేష్ ,సురేందర్ రెడ్డి మరియు కార్యదర్శులు మల్లేష్ ,మరియు సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి మరియు మహిళలు లక్ష్మీ, స్వాతి మరియు బూతు అధ్యక్షులు మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రానికి పోటెత్తిన భక్తులు

- ప్రత్యేక అలంకరణతో దర్శనమిచ్చిన రామయ్య
- భక్తులకు అన్నదానం నిర్వహించిన ఎఫ్ఎస్ గిరి సుశీల (పూణే) ప్రసాద వితరణ
- శ్రావణమాసంలో ముగింపులో దీపోత్సవం, అలయ ప్రాంగణంలో భజన భాజంత్రీతో పల్లకి సేవ
- అన్నం పరబ్రహ్మ స్వరూపం
- ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలి
- ఆలయ చేర్మెన్ శ్యాంసుందర్ రావు



భజన మండలి సభ్యులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 22) :** తాండూర్ నియోజకవర్గంలో అత్యంత ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటి యాలాల మండలం పరిధిలో ని జుంటుపల్లి దగ్గరలో ప్రసిద్ధిగాంచిన స్వయం భుగా వెలసిన రెండవ భద్రాదిగా పిలువబడే జుంటు పల్లి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం లో చివరి శ్రావణమాసంలో ముగింపులో దీపోత్స వం, అలయ ప్రాంగణంలో భజన భాజంత్రీతో పల్లకి సేవ నిర్వహించారు,స్వామివారి దర్శనానికి క్యూ లైన్‌లో నిలబడి మొక్కులు చెల్లిస్తున్నారు, భక్తులకు పచ్చని కొండలు జుంటుపల్లి ప్రాజెక్టు మధ్య నుంచి తెల్లని పాలధార మాదిరి జాలువారే జలపాతం... దాని దిగువన గలగలా పారే సెలయేర్లు... మధ్య మధ్యలో పక్షుల కిలకిలరావాలు...

ఈ ఆహ్లాదకర వాతావరణం భక్తులను ఆకట్టుకుంటు న్నాయి, ఈ ప్రాంతం దేవాలయం దర్శన కోసం మహారాష్ట్ర పూణే కర్ణాటక సోలాపూర్ కొడంగల్ మహబూబ్ నగర్ వికారాబాద్ చించోలి సేడం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వంటవారపు చేసుకుని ఉపవాసలు దీక్షలు విడిచారు,అనంతరం మహారాష్ట్ర (పూణేకు) చెందిన ఎఫ్ఎస్ గిరి సుశీల కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారు,ఈ సందర్భం గా..ఎఫ్ఎస్ గిరి మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివా రిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందిం చారు, ఈకార్యక్రమంలో అలయ చైర్మన్ శ్యాంసుం దర్ రావు, దేవాదాయ శాఖ మేనేజర్ రాజేందర్ రెడ్డి,ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు జుంటుపల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ రావు,పార్థసారథి రావు( అడ్వకేట్)హన్మంత్, ఎఫ్ఎస్ గిరి కుమారులు నరేంద్ర గిరి సురేంద్ర గిరి కోడలు దియా,అక్కంపల్లి భజన మండలి సభ్యులు తదితర భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





శ్రావణ అమావాస్య ముగింపు సందర్భంగా దీపోత్సవం

## సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానమును పునరుద్ధరించాలి



**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** 2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలన్నీ నెరవేరుతాయని ఎన్నో కలలుగన్నాం. కానీ కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కొద్ది రోజులలోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆశలను అడియాశలు చేస్తూ ఆగస్ట్ 23, 2014 రోజున ఒక చీకటి జీవో నం. 28 ను తీసుకొని రావడం జరిగింది. ఈ జీవో ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న విధంగానే 01.09. 2004 తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ ఉపాధ్యాయులు అందరికీ సిపిఎస్ (కొత్త పెన్షన్) ను వర్తింపజేయాలని నిర్ణయం తీసుకోవడం అత్యంత దురదృష్టకరం.2023 డిసెంబర్ లో జరిగిన ఎన్నికల సమయంలో తమరు మేనిఫెస్టో ద్వారా అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు సిపిఎస్ ను రద్దు చేస్తామని తెలియజేశారు. కావున ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన ఉన్న మీరు సిపిఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానమును పునరుద్ధరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కోరుతుంది. అందులో భాగంగా నేడు తపస్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఉపాధ్యాయులు తో నిరసన తెలిపారు. దోమ మండల కేద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గోవిందమ్మకు తపస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామాంజనేయు లు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుల వెంకటేశం మండల పరిధిలో రాజశేఖర్ ,పృధ్వీ మోహన్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండమీదిపల్లిలో శ్రావణ మాసం సమాప్తి... – పెద్ద ఎత్తున పాల్గొన భక్తులు



పెద్దేముల్ మండల బండమీదిపల్లిలో శ్రావణ మాసం సమాప్తి సందర్భంగా ఆంజనేయ విగ్రహన్ని పల్లకి సేవ తీస్తున్న భక్తులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 23):** పెద్దేముల్ మండల బండమీదిపల్లి గ్రామంలో శనివారం శ్రావణ మాసం సమాప్తిని గ్రామ పెద్దలు, భజన మండలి భక్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి భజన కార్యక్రమాలు చేసి శనివారం ఉదయం నుండి ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలతో పాటు, ఆంజనేయ స్వామికి చంద్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హజరయ్యారు. పరిసరాలల్లో దేవతలకు పూజలు చేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి పల్లకి సేవతో పాటు , కోలాటం నిర్వహించారు. గ్రామంలో భజన భక్తులు నిర్వహించిన కోలాటం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. పెద్దేముల్ మండలంలోని బండమీదిపల్లిలో జరుగు కోలాహటం ఎంతో చూడ చ క్కటగా ఉంటుందని పలు గ్రామాల భజన మండలి భక్తులు అంటున్నారు. ఆనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు పమర్పించి, ఆన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బండమీదిపల్లితో పాటు తట్టెపల్లి, తౌరమామిడి, పాషాపూర్,బోపునారంతో పాటు పలు గ్రామాల భక్తులు పల్లకి సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వినాయక నిమజ్జనకు పకడ్బందీ ఏర్పాట్లు

## : కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (ఆగస్టు 23):**
శామీర్ పేట్ చెరువులో వినాయక చవితి నిమజ్జన ఏర్పాట్లను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శనివారం స్వయంగా పరిశీలించారు. అదనపు కలెక్టర్ రాధికా గుప్తా తో కలిసి అన్ని శాఖల సమన్వయాన్ని కచ్చితంగా తనిఖీ చేసి, భక్తుల సౌకర్యం మరియు భద్రతకు ఎలాంటి లోపం రాకూడదని స్పష్టం చేశారు.
కలెక్టర్ సూచనల ప్రకారం, చెరువు మధ్యభాగంలో మాత్రమే నిమజ్జన ఏర్పాట్లు జరగాలని, నీటి మట్టం తక్కువ ప్రాంతాలను మినహాయించాలని నిర్ణయించారు. విగ్రహాల వాహనాల రహదారులను పరిశీలించి, రోడ్డు మరమ్మత్తులు తక్షణమే ప్రారంభమవ్వాలని ఆదేశించారు.రాత్రిపూట భక్తులు సౌకర్యవంతంగా కదలిక చేయగలిగేలా విద్యుత్ స్తంభాలు, దీపాల ఏర్పాటు, మొబైల్ టాయిలెట్లు, త్రాగునీరు, వైద్య సదుపాయం, అంబులెన్స్‌లను ఖచ్చితంగా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ మను చౌదరి సూచించారు. గత సంవత్సరం 3 క్రేన్‌లు ఏర్పాటు చేయబడిన నేపథ్యంలో, ఈసారి 4 క్రేన్‌లను ఏర్పాటు చేసి, భక్తులు చెరువుకు చేరకుండా బారికేడ్‌లను ఏర్పాటు చేయమని స్పష్టం చేశారు. ప్రతి క్రేన్ వద్ద డ్రైవర్, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.కలెక్టర్ పర్యవేక్షణలో ఏర్పాట్లు సమర్ధవంతంగా జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. వినాయక నిమజ్జనం భక్తుల సౌకర్యం, భద్రతకు ఎలాంటి లోపం లేకుండా జరగనున్నదని తెలిపారు.ఈ పర్యటనలో ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, డీసీపీ కోటి రెడ్డి, ఆర్ అండ్ బీ అధికారి శ్రీనివాస్ మూర్తి, తూంకుంట మున్సిపల్ కమిషనర్ జ్యోతి, ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, ఇర్రిగేషన్, విద్యుత్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తీర్చండి..

## – బిజేపి మండలాధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న బిజేపి నాయకులు



విద్యార్థులతో మాట్లాడుతున్న బిజేపి నాయకులు

**కొందుర్గు, మేజర్‌న్యూస్ (ఆగస్టు23):** ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తీర్చాలని కొందుర్గు మండల బిజేపి అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి డిమాండ్ చేశారు. బిజేపి మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని రాంచంద్రాపూర్, పులుసుమామిడి, పర్వతాపూర్, శ్రీరంగాపూర్, చిన్నఎల్కిచర్ల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను అధ్యయనం చేయడానికి పాఠశాలను సందర్శించడం జరుగుతుందని, రాంచంద్రాపూర్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, ఒకే గదిలో 53మంది విద్యార్థులను కూర్చోబెడుతున్నారని, ఒక గదిలో గ్రామ పంచాయితి కార్యాలయాన్ని నిర్వహించడం జరుగుతుందని, వంట ఏజెన్సీలకు సకాలంలో మధ్యాహ్న భోజన బిల్లులు అందడం లేదని అన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. పర్వతాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో కలిసి బిజేపి నాయకులు మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో బిజేపి నాయకులు మంగన్నగారి బలవంత్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు గుండేటి శివారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కార్తిక్ యాదవ్, మండల కార్యదర్శి మల్లేష్, గణేష్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం తపించిన మహనీయుడు సురవరం



**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):**
పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మహనీయుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ కొడంగల్ నియోజకవర్గ నాయకుడు జీ.సురేశ్‌కుమార్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్ అన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి మృతి బాధాకరం అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. సౌమ్యుడు, మృదు స్వభావి, అందరితో కలిసి మెలిసి ఉంటూ నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పని చేసిన నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని కొనియాడారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి సీపీఐ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పని చేసి గుర్తింపు పొందారన్నారు. సురవరం ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సావిత్రమ్మ, హకీమ్, లాలయ్య, హఫీజ్, షాకీర్, అంజమ్మ, ఆశమ్మ, అశోక్, నర్సిములు, రాజునాయక్, భీములు తదితరులు పాల్గొన్నారు.

# అర్కల్ గూడలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తప్పనిసరి : ప్రజల డిమాండ్



**మేడ్చల్ మేజర్ న్యూస్, ఆగస్టు 23:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అర్కల్ గూడలో ఎలాంటి హెచ్ఎండీఏ, మున్సిపాలిటీ అనుమతులు లేకుండా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. స్థానిక ప్రజలు ఈ అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సంజన, గడ్డపోతారం, దుండిగల్ మున్సిపాలిటీలకూ ఇన్‌ఛార్జ్‌గా ఉండటం వల్ల వారానికి రెండు, మూడు రోజులు మాత్రమే ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారని స్థానికులు అంటున్నారు. ఈ కారణంగా పర్యవేక్షణ లోపించడంతో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి.కింది స్థాయి సిబ్బంది తూతూ మంత్రంగా వ్యవహరించడం, మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్టుగా ఉండటంతోనే అక్రమ నిర్మాణాలకు మరింత ఊతమిచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెచ్ఎండీఏ, మున్సిపాలిటీకి ఆదాయ నష్టం జరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజలు ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తమై, అర్కల్ గూడలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గట్టిగా కోరుతున్నారు.

# తప్పుడు ఫిర్యాదుతో పట్టాభూమిలో హైడ్రా కూల్చివేతలు ఎంతవరకు సమంజసం : భూ బాధితులు



**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 23) :** తుర్కయంజాల్ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 159లో పార్కు స్థలం పేరుతో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టడాన్ని భూ బాధితులు తప్పుపట్టారు.మున్సిపాలిటీ 21వ వార్డు పరిధిలోని శ్రీ సూర్యసాయి నగర్ కాలనీలోని సర్వే నెంబర్ 201లో కొంతమంది స్థానికులు తమ స్వలాభం కోసం పార్కు స్థలం కబ్జా అయిందని హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు.ఈ క్రమంలో చర్యలకు శ్రీకారం చుట్టిన హైడ్రా సిబ్బంది సర్వే నెంబర్ 159లో ఉన్న నిర్మాణాలను కూల్చివేశారని మండిపడ్డారు. పార్కు స్థలం కబ్జాకు గురైనది ఒక సర్వే నెంబర్‌లో అయితే మరో సర్వే నెంబర్‌లోని నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.గత కొన్నిరోజుల నుంచి ఈ వివాదం నడుస్తోందని, ఇదివరకే ఏడీ సర్వే చేయించినట్లు తెలిపారు. హైడ్రా అధికారులు ఇప్పటికైనా సరైన విచారణ జరపాలని విన్నవించారు.హైడ్రా అధికారులు మరోసారి ఏడీ సర్వే చేపట్టి నిజనిర్ధారణ చేయాలన్నారు.ఏడీ సర్వే ఎలా వచ్చినా తాము అంగీకరిస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు కొత్తకుర్మ కుమార్, కొత్తకుర్మ సూరమ్మ, కొత్తకుర్మ జంగయ్య, కొత్తకుర్మ పద్మమ్మ, కొత్తకుర్మ మల్లేష్, కొత్తకుర్మ పోచయ్య, కొత్తకుర్మ వెంకటేష్, కొత్తకుర్మ కృష్ణ, కొత్తకుర్మ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకనిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి రాజేష్



**ఆమనగల్లు మేజర్‌న్యూస్ (ఆగస్టు 23):** పట్టణం లోని సురసముద్రం చెరువులో చేపట్టె వినాయక నిమజ్జన ఏర్పాట్లను శనివారం శంషాబాద్ డిసిపి రాజేష్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నిమజ్జనంకోసం ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టి పూర్తిచేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శంకర్, విద్యుత్ ఏఈ శంకర్ నాయక్, మైనర్ ఇరిగేషన్ ఏఈ తిరుపతయ్యతో కలిసి వినాయకనిమర్జన ప్రదేశాలను పరిశీలించిన అనంతరం. అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. డీసీపీ వెంట ఎస్సై వెంకటేష్ అధికారులు ఉన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 23):**
గుండెపోటుతో మృతిచెందిన మొరుగు బాలమ్మ కుటుంబానికి జి ఎస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్ రెడ్డి ఆర్థిక సహాయం చేశారు. కీసర ఎస్సి కాలనీలో గుండెపోటుకు గురై మొరుగు బాలమ్మ మరణించిన విషయం తెలిసిందే. ఈమేరకు స్థానిక నేతలతో సమాచారం తెలుసుకున్న గుర్రం శ్రీధర్ రెడ్డి ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని అంత్యక్రియలకు ఆమె కుమారుడు మొరుగు రాజుకి 5వేల రూపాయలు అందించాడు. కార్యక్రమంలో కానీవాసులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ పునరుద్ధరించండి




**కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్తు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన సమయంలో ఆయా పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో శనివారం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ అహ్మద్ బొంరాస్పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తోటి ఉపాధ్యాయులతో నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏజాస్ అహ్మద్ మాట్లాడుతూ... పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ నూతన పెన్షన్ చట్టాన్ని ఆగస్టు 23న, జీవో నెంబర్ 28 తీసుకు రావడం జరిగింది. ఇది ఉద్యోగుల పాలిట చీకటి రోజు. సెప్టెంబర్ 1, 2004 నుంచి కేంద్రం ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చింది. తెలంగాణ ప్రభుత్వం OPS విధానం రద్దు చేసి,CPS విధానం అమలు చేసి ఎందరో ఉద్యోగ, ఉపాధ్యాయులను అంధకా రం లోకి నెట్టి వేసింది. దీనివల్ల ఉద్యోగులు రిటైర్మెం ట్ పెన్షన్ కోల్పోవడం జరుగుతుంది. జీవితాంతం ప్రభుత్వ సేవ చేస్తూ రిటైర్మెంట్ పొందిన తరువాత ఉద్యోగుల జీవితాలు వీధిన పడుతున్నాయి. 2004 తరువాత ఉద్యోగంలో చేరిన వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది. అంతే కాకుండా రావల సిన గ్రాట్యుటీ, కమ్యుటేషన్ ఇతర సౌకర్యాలని కూడా నష్టపోవలసి వస్తున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఒకరిపై మరొకరు సాకులు చెబుతున్నారు తప్ప ఈ సమస్యకు పరిష్కారం చూపించడం లేదు. అధికారంలో లేనప్పుడు పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరిస్తామని చెప్పి, అధికారంలో వచ్చిన మరుక్షణంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయి. ఒక్కసారి ఎమ్మెల్యేగానో,ఎంపీగానో గెలిస్తే పెన్షన్ అందుకుంటున్నారు కానీ జీవితాంతం ప్రజలకు సేవ చేసే ఉద్యోగులకు పెన్షన్ లేకుండా పోవడం చాలా దారుణం. ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఈ సమస్య సాధనకై మరింత సంఘటిత పోరాటం చేయాల్సిన ఆవశ్యకత మరింతగా పెరిగింది. రాష్ట్రంలోని ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెనుభూతంగా మారిన సిపిఎస్ ను రద్దుచేసి దాని స్థానంలో (ఓపిఎస్) పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పండిత పరిషత్ వికారాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గుంజా వెంకటయ్య, తపస్ జిల్లా ఉపాధ్యక్షులు బాకారం మల్లయ్య, పీఆర్టీయూ మండలాధ్యక్షులు అనిల్ కుమార్, తపస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు ప్రశాంత్ కుమార్, కాశయ్య, నామ్యా, సాహెబా, హరికాంత్, లక్ష్మి కాంత్, వందన, మాధవ రెడ్డి, కృష్ణ, నర్సింహులు, లక్ష్మణ్, మధుకర్, స్రవంతి, బాల్రాజ్, రాజీవ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

# గౌతాపూర్, జినుగుర్తిలలో భక్తిశ్రద్ధలతో పల్లకి సేవ...

## జినుగుర్తి ఆలయం వద్ద భక్తులకు అన్నదానం



**తాండూర్‌రూరల్,మేజర్‌న్యూస్(ఆగస్టు23):** శ్రావణమాసం పురస్కరించుకొని నెల రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు స్వామివారికి భజనలు చేస్తూ భక్తిని చాటుకున్నారు.చివరి శనివారం కావడంతో తాండూర్ మండలం గౌతాపూర్,జిన్గూర్తి గ్రామంలో శనివారం రోజు స్థానిక భజన మండలి బృందం సభ్యులు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన భక్తులు పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వామి వారిని పల్లకిలో ఊరేగింపు నిర్వహించడంతో గ్రామానికి చెందిన భక్తులు కొబ్బరికాయలతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గౌతపూర్ గ్రామానికి చెందిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పటేల్ నరేందర్ రెడ్డి అలియాస్ సాయి రెడ్డి, తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే. నాగప్ప, కాంగ్రెస్ గ్రామ యువ నాయకులు రామచంద్రారెడ్డి భక్తి శ్రద్ధలకు పల్లకి సేవకు ఊరేగింపు భజన సమప్తి చేసినారు జినుగుర్తి గ్రామానికి చెందిన పి.రాములు భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నాగప్ప, శంకరప్ప, నర్సిములు, కమ్మరి కిషన్, రాం చెంద్రీ, మల్లప్ప, రాము, గోరక్షణ కమిటీ సభ్యులు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# బంటారం మండల ప్రజలకు సరిపడే డిఎపి యూరియా ఇవ్వండి



**బంటారం మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** బంటారం మండల రైతులకు యూరియా, డిఏపి సరిపడా అందజేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుర్గం చెరువు మల్లేశం అన్నారు. శనివారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి తహసిల్దార్ విజయకుమార్‌కు యూరియా సరఫరా పై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎకరానికి మూడు సంచులు యూరియా, రెండు బస్తాలు డిఏపి తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. మండలానికి అధిక మొత్తంలో యూరియా సరఫరా అవసరం ఉన్నందున తక్కువ యూరియా సరఫరా చేసి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఈ సందర్భంగా అన్నారు. వచ్చిన యూరియా ఎటు పోతుందని బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చాలా గ్రామాలలో పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున సహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కాజా పాషా, అల్లపురం శ్రీనివాస్ బలవంత్ రెడ్డి, నూర్లపూర్ మాజీ ఉపసర్పంచ్ కలీం పాషా, ఖదీర్, టి. హనుమంతు. ఎం .వీరేశం బాబు, నరేష్ బొప్పునారం ప్రభాకర్, అనంతయ్య, నర్సింలు వివిద గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ వాళ్లకే..

- జెన్యూన్‌గా ఉన్న ఇతరులకు ఇచ్చేది లేదు
- నాకు తెలవకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తే నీ అంతు చూస్తా
- పంచాయతీ కార్యదర్శి పై రెచ్చిపోయిన ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కాంగ్రెస్ నేత బెదిరింపులు



**వికారాబాద్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** అభయహస్తంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన కొత్తగా ఇల్లు నిర్మించుకునే పేదలకు 5 లక్షల ఆర్థిక సహాయం పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుంది. ఈ పథకంలో భాగంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శి తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అర్హులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. కానీ కొందరి నాయకులు ఇందిరమ్మ ఇండ్లు అన్ని కాంగ్రెస్ వాళ్లకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల నాయకుడు పంచాయతీ కార్యదర్శిని బెదిరిస్తున్న మాటలు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. ధారూర్ మండల పరిధిలోని గట్టెపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి పై మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్సింగ్ రెచ్చిపోయిన తీరు చూస్తే అధికార యంత్రాంగం నామ మాత్రమేనని ప్రభుత్వం అంటే కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లే చేయాలనే దౌర్జన్యం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. వారు చెప్పినట్లు వినకుండా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే సాహసం చేస్తే అధికారులకు బదిలీ వేటు వేసి జిల్లాలోని మారు మూల గ్రామాలకు తరలిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన అనర్హుల లిస్టు ఫైనల్ చేయాలని కాదని మాట వినని పంచాయతీ కార్యదర్శులను బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇటీవల ధారూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాన్ సింగ్ గట్టెపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి పై మాట్లాడిన తీరు విస్మయానికి గురిచేస్తుంది. మండల స్థాయి అధికారి కల్పించుకొని సముదాయించడానికి ప్రయత్నించిన వినకుండా 10 ఎకరాల భూమి ఉన్నా.. ఫోర్ వీలర్స్ వెహికల్స్ ఉన్న కాంగ్రెస్ పార్టీ వాళ్ళకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని గట్టిగా మందలిస్తున్న తీరు అధికార యంత్రాంగాన్ని ఆవేదనకు గురి చేస్తున్నాయి. జెన్యూన్ గా ఉన్న ఇతర వ్యక్తులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయరాదని మేము చెప్పిన వారికి మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని లేనిచో అంతు చూస్తామని బెదిరించడం అధికార యంత్రాంగం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకుల చెప్పు చేతులలోనే నడవాలని లేనిచో అధికారులపై బెదిరింపులకు పాల్పడడం సరి కాదని సాధారణ ప్రజానీకం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ఈరోజు ఘనంగా ప్రారంభం

**: మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 23):** మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయం ఈరోజు (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఘనంగా ప్రారంభం కానుందని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ తెలిపారు. ఎంఆర్ఎఫ్ షోరూమ్ ఎదురుగా, మేడ్చల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ కొత్త కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరగనుంది.వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ, "కొత్త కార్యాలయం పార్టీ కార్యకలాపాలకు కేంద్రబిందువుగా మారుతుంది. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి. పార్టీ మరింత బలపడేందుకు ఈ కార్యాలయం దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ఐటీ శాఖ ఇన్చార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరుకా నున్నారు. జిల్లా, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కూడా పాల్గొననున్నారు.పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రంథాలయ చైర్మన్, మాజీ మేయర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నేతలు, వార్డు అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామాల ప్రధాన నాయకులు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్, ఎస్సీ, బీసీ, మహిళా కాంగ్రెస్, లేబర్ సెల్ నాయకులు, అనుబంధ సంస్థల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని వజ్రేష్ యాదవ్ పిలుపునిచ్చారు.

## మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



మేడ్చల్,మేజర్ న్యూస్(ఆగస్టు,23) : మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్‌లో గల మల్లారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ (ఎం.ఆర్. ఈ.ఎం) యు.జి.సి. అటానమస్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్ గణిత విభాగం ఆచార్యులు డాక్టర్ బి. రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. పట్టుదల, కృషి, నిరంతర విద్యాభ్యాసం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించి సమాజానికి దోహదపడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నాలుగు సంవత్సరాల ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసిన సుమారు 600 మంది విద్యార్థులకు పట్టాలు అందించగా, ప్రతిభ కనబరిచిన వారికి మెడల్స్ ప్రదానం చేశారు. ఈ వేడుక మా జీవితాల్లో స్మరణీయ ఘట్టమని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వేముల మల్లారెడ్డి, కార్యదర్శి వేముల కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీధరరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ బి. సుబ్బరత్నం, డాక్టర్ జి. సత్యనారాయణ, డాక్టర్ విశ్వనాథన్, కళాశాల డైరెక్టర్లు వేముల రాఘవేందర్ రెడ్డి, వేముల భరత్ సింహారెడ్డి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి

- ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణ పూర్తికి 24 ఏండ్లు
- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23):ఆమనగల్లు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి 24 ఏళ్ల సమయం పడుతుందా అని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో అసంపూర్తి గానున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం పూర్తి చేయాలనీ పట్టణ కేంద్రంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 2 రోజు కొనసాగాయి. రిలే నిరాహార దీక్షలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల 24ఏండ్లు గడుస్తున్నా స్వంత భవనం లేకపోవడం పాలకుల అసమర్థతకు నిదర్శనం అని అన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన ఇంకా అసంపూర్తిగా నిలిచిపోవడం అంటే పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమని 2001 లో ఏర్పడిన జూనియర్ కళాశాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడేఅనే చందంగా ఉన్నదని అన్నారు. నియోజకవర్గంలో వివిధ పార్టీల ఎమ్మెల్యేలు మారుతున్నారు కానీ విద్యార్థుల తరగతి గదులు నిర్మాణం చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల బంగారు భవిష్యత్తు మార్చే విద్యాలయల్లో పశువులు కొట్టంగా మార్చిన దుస్థితి పట్టణంలో నెలకొన్నదనీ అన్నారు. అరుబయట, చెట్ల కింద ఇరుకు గదుల్లో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. జూనియర్ కళాశాల అసంపూర్తి నిర్మాణం పట్ల స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి ఇటీవల వినతి పత్రం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. శాంతియుత రిలే దీక్షలకు నాయకులు, ప్రభుత్వం స్పందించకపోతే రాస్తారోకో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులతో కలిసి ఛలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవల్లి రాజు, ఎమ్మార్పీఎస్ మల్లేష్, జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు శంకర్, రైతు సంఘం నాయకులు కానుగుల వెంకటయ్య ,జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, సిఐటియు నాయకులు కుర్మయ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రణయ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివ శంకర్, ఎస్ఎఫ్ఐ ఆమనగల్లు డివిజన్ అధ్యక్షుడు కురిమిద్ద శివ, వినోద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

- విద్యార్థిసేన రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్
- షాద్‌నగర్‌లో విద్యార్థుల బారీ ర్యాలీ





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, దీంతో విద్యార్థుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారే అవకాశం ఉందని విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు శివప్రసాద్ మండిపడ్డారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలను డిమాండ్ చేస్తూ విద్యార్థి సేన ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. సమాజంలో ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా దానికి మూలము విద్యారంగమేనని, అంతటి ప్రాధాన్యత కలిగిన విద్యారంగాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయటంతో వారికి స్వస్తి చెప్పి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే ఇక్కడా తీరుమారలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు కళాశాల యాజమాన్యాలు ఫీజు బకాయి కారణంగా సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో వారి చదువులు ఆగిపోయే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం, కళాశాల యాజమాన్యాల మధ్య విద్యార్థుల జీవితం నాశనం అవుతుందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకుని పెడింగ్‌లో ఉన్న 8వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సేన డివిజన్ కోఆర్డినేటర్ నర్సింహ్మ ముదిరాజ్, పరమేశ్, జిల్లా అధ్యక్షుడు రిషబ్‌జైన్, నాయకులు మహేశ్, రమేశ్, వెంకట్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

# సురవరం మృతి కమ్యూనిస్టులకు తీరని లోటు

- సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య
- కాచం కృష్ణమూర్తి భవన్‌లో కామ్రేడ్ పోచమోని జంగయ్య 28వ వర్ధంతి



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 23) : సీపీఐ అగ్రనేత, మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి కమ్యూనిస్టులకు తీరని లోటని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి భవన్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పోచమోని జంగయ్య 28వ వర్ధంతిని పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. అనంతరం సీపీఐ అగ్రనేత మాజీ ఎంపీ కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రావుల జంగయ్య మాట్లాడుతూ.. సురవరం మృతి కమ్యూనిస్టులకు, ప్రజాస్వామ్య వాదులకు తీరని లోటని అన్నారు. సీపీఐ ప్రధాన నేతగా ఎదిగిన సురవరం అనేక ప్రజా పోరాటాలు, ఉద్యమాలు నడిపిన అసమాన్య కమ్యూనిస్టు నాయకుడని స్మరించారు. విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు భావాలు పునికిపుచ్చుకొని జీవిత పర్యంతరం తాను నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నాయకుడని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి శ్రీనివాస్ రెడ్డి, నాగిళ్ల శ్యామ్ సుందర్, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, స్వామి, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, నాయకులు కావ్య, చేతల యాదగిరి, కిష్టయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొకుంట్లలో శ్రీసత్యసాయి శత వార్షికోత్సవ వేడుకలు



చేవేళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 23) : చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో శ్రీసత్యసాయి శత వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం బాలవికాస్ కార్యక్రమం ప్రారంభించారు. సత్యసాయి గ్రామోత్సవ కార్యక్రమం సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి, పారిశుద్ధ్య సిబ్బందికి కౌకుంట్ల గ్రామ భజన బృందం నూతన వస్త్రాలు అందించి సన్మానించారు. పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటలు, చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు, పరుగు పందెలు నిర్వహించి గెలుపొందినవిద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో చేవేళ్ల సత్యసాయి సేవా సమితి సభ్యులు, కౌకుంట్ల సేవా సమితి, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల ప్రోత్సాహానికి టిజిపిసిబి ప్రచార పోస్టర్లు ఆవిష్కరణ



అమీర్ పేట,మేజర్ న్యూస్: పర్యావరణ అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి) ఆధ్వర్యంలో పర్యావరణ అనుకూలమైన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించడానికి ప్రచార పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆగస్టు 27 నుంచి ప్రారంభమయ్యే గణేష్ చతుర్థి వేడుకల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా ప్రజలు మట్టి గణపతులను మాత్రమే పూజించాలని ఆమె కోరారు.మట్టి విగ్రహాలను ఇంట్లోనే తయారు చేసి, పూజ చేసిన తర్వాత వాటిని తిరిగి నీటి వనరులలో నిమజ్జనం చేయాలని సూచించారు.అలాగే పూజలో వాడిన పూలు, మూలికలను కంపోస్ట్ చేయాలన్నారు.బయోడిగ్రేడబుల్ కాని పదార్థాలను నీటిలో వేయవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.టిజిపిసిబి మట్టి గణేష్ విగ్రహాల ప్రచారంలో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం శిక్షణా కేంద్రాలు, ఆటోలపై పోస్టర్ల ప్రదర్శన, దేవాలయాల్లో ప్రదర్శనలు,మరియు 3.24 లక్షలకు పైగా మట్టి విగ్రహాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలను చేపడుతోందనీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిజిపిసిబి సభ్య కార్యదర్శి జి.రవి, చీఫ్ ఇంజనీర్ బి.రఘు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఎర్రగడ్డ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా బోరబండ డివిజన్‌కు చెందిన జహిదాకు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 60 వెయిల రూపాయల విలువ గల చెక్కును స్థానిక కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్‌తో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ మువ్వ విజయ్ బాబు శనివారం లబ్దిదారులకు అందజేశారు.

## టీం8 సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం

అమీర్ పేట,మేజర్ న్యూస్:అమీర్‌పేట డివిజన్ లోని సత్యం థియేటర్ వద్ద టీం 8 సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు సింగారపు శ్రీనివాసు గుప్తా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీం 8 సోషల్ ఆర్గనైజేషన్ తొమ్మిది సంవత్సరాలుగా అమావాస్య అన్నదాన కార్యక్రమాలు,ఉచిత వివాహాలు నిర్వహిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొంటున్న టీం సభ్యులందరూ గొప్ప మనసున్న వ్యక్తులని ప్రశంసిస్తూ,వారందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.